విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 12, జూన్ - 2024 8 పేజీలు

ప్రజల తీర్పుతో మరింత పెరిగిన బాధ్యత

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శాసనసభా పక్ష భేటిలో చంద్రబాబు ఉద్బోధ
శాసనసభా పక్ష సమావేశంలో నెల్లూరు జిల్లా నూతన శాసనసభ్యులు హాజరు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ప్రజలు ఇచ్చిన తీర్పును మనం నిలబెట్టుకోవాల్సిన అవసరముందని ఎన్‌డీఏ శాసనసభా నేత నారా చంద్రబాబునాయుడు ఉద్బోధించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శాసనసభా పక్ష భేటి విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఎన్డీఏ ఎమ్మెల్యేల సమావేశం జరిగింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధేశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలంతా ఏపి నూతన సిఎంగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి నెల్లూరుజిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. వారందర్నీ సమావేశంలో నారా లోకేష్ పేరు పేరున పలకరించారు. నెల్లూరు సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకార్ల సురేష్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమావేశంలో పాల్గొన్నారు. వారందర్నీ లోకేష్ పేరు పేరునా పలకరించారు. సమావేశానికి ముందు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే

8

అగ్ని ప్రమాదంలో గాయపడ్డ బాలుడు మృతి.. ముగ్గురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కోవూరు పల్లి చెరువు శివారులలోని లేఅవుట్ వద్ద నిర్మించి ఉన్న సుమంత్ ఫైర్ వర్క్స్ టపాసుల గోడౌన్ లో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ పేట్ల సురేష్ రైనా అలియాస్ లారీ(13) ప్రాణాలు కోల్పోయాడు ఈ ఘటనపై మైనర్ బాలుని పనిలో పెట్టుకున్నందుకు దుకాణం యజమాని మాదినేని సుమంత్ పై లేబర్ యాక్ట్ క్రింద పనిలోనికి తీసుకొని వెళ్ళిన బాలునిమేనమామ గోగులరాజు, ఎలాంటి ముందస్తుజాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తించిన విద్యుత్ శాఖ లైన్మెన్

ప్రేమ్ కుమార్ పై కేసులు నమోదు చేసినట్లు బిట్రగుంట ఎస్సై భోజ్యానాయక్ తెలిపాడు చనిపోయిన బాలునికి

2

సోమిరెడ్డికి అమాత్య పదవి దక్కేనా?

విశాలాంధ్ర-ముత్తుకూరు : తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా, పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుగా, సర్వేపల్లి నియోజకవర్గంలో మూడు పర్యాయాలు గెలిచి మూడు పర్యాయాలు మంత్రిగా చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఈనెల 12న జరిగే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసే మంత్రివర్గంలో చోటు దక్కుతుందా, లేదా అనే సందేహంసర్వేపల్లి టిడిపి నాయకుల్లోను, కార్యకర్తలను చర్చిని అంశంగా మారింది. 1994, 1999 వరుసగా సర్వేపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా గెలిచిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలిచిన రెండు పర్యాయాలు మంత్రిగా చేయడం జరిగింది. అప్పటి రోడ్డు వరుసగా 2004, 2009, 2014, 2019 ఎన్నికల్లో వరుస ఓటములను చవిచూశారు. అయితే 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు అవ్వడంతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జిల్లాలో పార్టీ కోసం, పార్టీ శాసనసభ్యులు గెలుపు కోసం కృషి చేసినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని చేశాడు. దీంతో ఆయన మూడు పర్యాయాలు టీడీపీ ప్రభుత్వం హయాంలో మంత్రి పదవులు చేశాడు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో పార్టీని అంటిపెట్టుకొని, జిల్లాలో ఏ నియోజకవర్గంలో సమస్య ఎదురైన అక్కడి కి వెళ్లి స్థానిక నాయకత్వంతో కలిసి ఆయా ప్రాంతాల సమస్యలపై అప్పటి ప్రభుత్వాలపై పోరాటం చేయడం జరిగింది. అలాగే ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేసే విమర్శలను చాకచక్యంగా, పూర్తి సమా చారంతో తిప్పి కొట్టగల సమర్థ వంతుడైన

2

అగ్ని ప్రమాదంలో గాయపడ్డ బాలుడు మృతి.. ముగ్గురిపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులు లేకపోవడంతో అమ్మమ్మ వద్ద పెరుగుతున్నాడు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతూ వేసవి సెలవులు కావడంతో సోమవారం టపాసుల గూడౌన్ లో పనికి వెళ్ళాడు వెళ్లి మృత్యువాత పడ్డాడు బాలుని మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సోమిరెడ్డికి అమాత్య పదవి దక్కేనా?

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. పూర్తి రాజకీయాలలో ఉంటూ, ఏ శాఖకు చెందిన పొద్దులను సైతం తన మైండ్ సెట్ లో ఇనుమడింపజేసుకొని, ప్రత్యర్థులపై రాజకీయంగా దాడి చేయగల సమర్థత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఉంది. ప్రస్తుతం జిల్లాలో ఎన్నికైన తెలుగుదేశం శాసనసభ్యులలో పార్టీకి అత్యంత సన్నిహితుడైన, సీనియర్ నాయకుడు, ఎన్నిసార్లు పార్టీకి కష్టం వచ్చినా అండగా ఉంటూ, పార్టీని వీడకుండా అంటిపెట్టుకుని ఉన్న వ్యక్తి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అలాగే ఓడిన ,గెలిచిన సర్వేపల్లి ప్రజలను ఏనాడు విడిచిపెట్టకుండా అధికార పార్టీ ప్రజలపై చేసే దాడులను తిప్పికొడుతూ, నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చిన తాను నేను ఉన్నానంటూ ధైర్యం చెప్పే వ్యక్తి సోమిరెడ్డి. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులలో ప్రత్యర్థులను ఎదుర్కోవాలంటే సోమిరెడ్డికి ఉన్న అపారమైన రాజకీయ అనుభవం ప్రస్తుతం జిల్లాలో ఎన్నికైన ఏ శాసన సభ్యుడికి లేదు అనేది ప్రచారం జరుగుతుంది. అయితే సోమిరెడ్డి కి మంత్రి పదవి దక్కుతుందా లేదా అనే అనుమానం జిల్లా ప్రజలల్లో ను, ఇటు సర్వేపల్లి నియోజకవర్గంలోనూ చర్చ కొనసాగుతోంది. అలాగే మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అవినీతి అక్రమాలను బట్టబయలు చేయడంలో ఆయన దిట్ట. కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ వ్యాపారం చెన్నైకి తరలిపోవడంతో ఆ కార్మికులకు, ఉద్యోగులకు ఆయన అండగా ఉండి పోర్టు యాజమాన్యం పై పోరాటం చేయడం జరిగింది. స్థానిక సమస్యలే కాకుండా, రాష్ట్ర సమస్యలు కూడా తెలుసుకొని ఆయా సమస్యలపై ప్రత్యర్థులు చేసే విమర్శలను ఆయన తిప్పుకొట్టేవాడు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రత్యర్థులు చేసే విమర్శలను తిప్పి కొట్టాలంటే సమర్థవంతమైన వ్యక్తి సోమిరెడ్డి మాత్రమేనని సర్వత్ర చర్చనీయాంశంగా జరుగుతుంది. వ్యవసాయ మంత్రిగా గతంలో పనిచేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వ్యవసాయ రంగంపై పూర్తిస్థాయి పట్టు ఉందని పలు రైతులు తెలియజేస్తున్నారు.

రేపు ప్రజల నుండి ఫిర్యాదుల సేకరణ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ఈ నెల 13వ తేదీ బుధవారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 2.00 వరకు కందుకూరి సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూడా హాజరు కానున్నారు. కనుక మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వలేటివారిపాలెం తాసిల్దారు, ఎంపీడీవో కోరారు.

సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా విద్యుత్ దీపాలంకరణలో ప్రభుత్వ కార్యాలయాలు

నెల్లూరు అపోలో హాస్పిటల్లో అధునాతన శస్త్ర చికిత్స

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి గుండె ఆపరేషన్

(కాలు ద్వారా కావాటం అమరిక)

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : క్లిష్టతరమైన ఆపరేషన్లకు నెల్లూరు అపోలో హాస్పిటల్ కేరాఫ్ గా నిలుస్తోంది. ఇతరదేశాలకు సైతం ధీటుగా అధునాతన సేవలందిం చడంలో అపోలో ప్రత్యేకతను చాటుకుంటుంది. ఈ సందర్భంగా అపోలో ఆసుపత్రిలో మంగళవారం జరి గిన పత్రికా విలేఖరుల సమావేశం లో ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, ప్రముఖ కార్డియాలాజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సల రెడ్డి లుపాల్గొని వివరాలు వెల్లడించారు.తాజాగా మరో మైలు రాయిని అధిగమించింది. ప్రకాశం జిల్లా సింగరాయ కొండకు చెందిన నాగేశ్వ రరావు(70) అనే వ్యక్తి గత కొంత కాలంగా ఆయాసం, దగ్గు, చాతి నొప్పితో బాధపడు తున్నాడు. అతను వివిధ ఆస్పత్రులలో చికిత్స చేయించుకున్న ఫలితం లేదు. ఈ క్రమంలో ఆ పేషంట్ నెల్లూరు అపోలకు రావడం జరిగింది. అతనికి పరీక్షలు చేయగా ఆక్సిజన్ పల్స్ శాతం 80, హార్ట్ రేట్ 130, కిడ్నీ ఫం క్షన్ 2.3గా గుర్తించారు. పూర్తి స్థాయిలో పరీక్షించగా అతని గుండెలో ఉండే(కవాటము) మూసు కొని ఉంది. అయితే ఐదు సెంటీ మీటర్లు ఉండాల్సి ఉండగా కేవలం.7 సెంటీమీటర్లు మాత్రమే ఉంది. దీనివల్ల గుండె బాగా బలహీన పడింది. దీంతో ఆ పేషెంట్‌ను వారం రోజులు పాటు ఐసీయూ లో ఉంచారు.అనంతరం ఆపరేషన్ చేయాలని నిర్ణయించాం. కానీ అతనికి ఆపరేషన్ 30% రిస్క్‌తో కూడిన విషయం. ప్రాణాపాయంతో కూడిన ఆపరేషన్ కావడంతో ఉన్న విషయాన్ని కుటుంబ సభ్యు లకు తెలిపారు.కాలు ద్వారా అమర్చుటపేషంట్ నాగేశ్వరరావుకు సరికొత్త విధానం ద్వారా ఆపరేషన్ చేయడం జరిగింది. కాలు ద్వారా వాలు అమర్చి ఆపరేషన్ చేశారు. దీని ఖరీదు సుమారు 20 లక్షలు అవుతుంది. దీనివల్ల అనేక ఉపయోగాలు ఉన్నా యి. కుట్లు ఉండవు, రక్తం పల్స్ బలహీనపడే మాత్రలు చేసుకోవాల్సిన అవసరం లేదు. రెండు రోజుల్లోవెళ్ళి పోవచ్చు.

ఆపరేషన్ విధానం: పేషంట్ గుండెను పేస్ మేకర్ ద్వారా నాలుగు సెకండ్లు ఆపి కాలు నుంచి వాలును పొజిషన్ లోకి తీసుకొని నాలుగు సెకండ్లలో అమర్చవచ్చు. గత 15 సంవత్సరాలుగా యూఎస్, యూరప్ దేశాలలో వివిధ పద్ధతుల ద్వారా ఆపరేషన్ చేయడం జరిగింది. అయితే గత పది ఏళ్ల నుంచి ఇండియాలో కేవలం మహానగరాలలో మాత్రమే ఈ ఆపరేషన్లు జరుగుచున్నవి. ముఖ్యంగా నెల్లూరు అపోలో హాస్పిటల్ లో ఇది రెండవది. కావలికి చెందిన ఓ వ్యక్తికి మూడేళ్ల క్రితం మొదటి ఆపరేషన్ చేయడం జరిగింది. రెండవది నాగేశ్వరావుకు చేయడం జరిగింది. విజయవంతంగా ఈ ఆపరేషన్లో పూర్తిచేయడం సంతోషంగా ఉంది. ఖర్చు తో కూడిన పని అయి నప్పటికీ,, దీనిపట్ల ప్రజలకు అవగాహన అవసరం.ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో ఆసు పత్రి ఎమర్జెన్సీ ఐసీయూ హెడ్ డాక్టర్ శ్రీనివాస్, కార్డియో తోరాసిక్ సర్జన్లు డాక్టర్ విజ్ఞ చరణ్, డాక్టర్ మధు, కార్డియాలాజిస్టులు డాక్టర్ షర్మిలి, డాక్టర్ నాగభూషణం, యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారానికి రాపూరు మండల టిడిపి నేతలు

విశాలాంధ్ర-రాపూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధ వారం ఉదయం 11. 27 గం లకు ప్రమాణ స్వీకారం చేయనున్న నేప థ్యంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురు గొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మా జీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి పర్య వేక్షణలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు విజయవాడకు తరలి వెళ్లారు.విజయవాడ తరలి వెళ్లిన వారిలో నాయకులునల్లవడ్ల వెంకటరమణారెడ్డి, మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి,గడ్డం సంజీవరెడ్డి, మాలేపాటి వెంకటరమణారెడ్డి,స్వీట్ పటాన్ చాన్ భాష, అందిన తులసి రామ్ రెడ్డి, శంకర్ నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, మూరం రెడ్డి వినయ్ రెడ్డి,వంశీ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఈసుళ్ళ సూర్య ప్రకాష్, కానగల పెంచల య్య, నాయకులుకూనిపోగు కన్నయ్య,గొర్ల వెంకటే శ్వర్లు, మల్ల య్య, పొట్టేళ్ళ వెంకటేశ్వర్లు, చిన్న బ్బయ్య, శేషం వెంకటేశ్వర్లు, నాయ కులుతదితరులు పాల్గొన్నారు.

నల్లపురెడ్డిపల్లెలో మలేరియా మాసోత్సవం

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మలేరియా మాసోత్సవం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్: బాలాజీ మాట్లాడుతూ దోమ పుట్టుకను నివారించాలని, దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా దోమల వ్యాప్తిని నివారిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అన్నారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారము డ్రై డే ఫ్రైడేగా నిర్ధారించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త చెదారాలను తొలగింపజేయడంతో పాటు మొక్కలు, నీటి కుండీలు, రుబ్బు రోళ్ల లో ఉన్న నీటిని నిల్వలను తొలగింపచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోమ వ్యాప్తి నివారణలో భాగంగా కదలిక లేని నీటి నిల్వలపై దోమలు గుడ్లు పెట్టి 8 నుండి 10 రోజుల లోపు దోమగా రూపాంతరం చెందుతుందని ప్రజలకూ వివరిస్తున్నామని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ జగదీష్ ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ విగ్రహానికి కొత్త శోభ

విశాలాంధ్ర- మదనపల్లి : బెంగళూరు బస్టాండ్ కూడలి లో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి కొత్త శోభ వచ్చింది. మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత రెడ్డి సాహెబ్ విగ్రహానికి పెయింటింగ్స్ వేయించి కొత్త హంగులతో తీర్చి దిద్దారు. మంగళవారం ఇందిరమ్మ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ బీజేపీకి కళ్లెం వేసి భారతదేశాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడారని కొనియా డారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు ప్రతిక్షణం పోరాడుతూ ప్రజల తోనే ఉంటామని స్పష్టం చేశారు. నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబునాయుడు కి, పవన్ కళ్యాణ్ మరియు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎస్ కె బాషా, మీనాకుమారి, మహబూబ్ పీర్, ఈశ్వరమ్మ, అల్లా బక్షు, ఖాసీం వల్లి అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

మిజోరాం యూనివర్సిటీలో
ఇంటర్న్ షిప్‌కు మిట్స్ విద్యార్థుల ఎంపిక



విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటాసైన్స్)లో మూడవ సంవత్సరం చదువుతున్న 10 మంది విద్యార్థులు మిజోరం యూనివర్సిటీ (సెంట్రల్ యూనివర్సిటీ)లో 30 రోజుల ఇంటర్న్‌షిప్ ఎంపిక అయినట్లు కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. యోగేంద్ర రంగా, బి.సుమంత్ కుమార్ రెడ్డి, ఎన్.పూజిత,మాధవరావు పుచ్చకట్ల, ఏం. భవిత, ఎం.ఇంద్ర కుమార్, జి.బిందుశ్రీ, పి. యాసిన్ ఖాన్ని, పి. రుబీనా మరియు కె. రెడ్డి ప్రసాద్ లు ఈ ఇంటర్న్‌షిప్ లో ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో, విద్యార్థులు డేటా సైన్స్ డొమైన్‌లో రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లో పని చేస్తారని ఆయన అన్నారు. ఈ విద్యార్థులు నెల రోజుల పాటు ఈ ఇంటర్న్‌షిప్ లో పాల్గొంటారని ఆయన అన్నారు. యుఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

మున్సిపల్ కార్మికులకు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-మదనపల్లి : జూలై 24,25,26 తారీఖుల్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ. రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు హార్స్ లీ హిల్స్ నందు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు నేడు మదనపల్లి ఎస్టీయూ భవన్లో కరపత్రాలను ఆవిష్కరించి తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 500 మంది మున్సిపల్ వర్కర్స్ ప్రతినిధులు ఈ వైజ్ఞానిక శిక్షణా తరగతులకు హాజరౌతారన్నారు. ఈ శిక్షణా తరగతులు కార్మిక చట్టాలపై అవగాహన కల్పించి భవిష్యత్ ఉద్యమాలకు వేదికౌతాయన్నారు. ఈ శిక్షణా తరగతులు బోధించడానికి కార్మిక వర్గంలో నిష్ణాతులైన అధ్యాపకులు హాజరౌతారని తెలిపారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ ఏ ఐ టి యు సి నాయకులు ముబారక్,మస్తాన్, మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, పృధ్వీరాజ్, వాసు, లోకేష్, నాగరాజు, ఓబులేష్, శంకర ప్రసాద్, ఉమారాణి, భాగ్యమ్మ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంజెఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో
మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణం లోని ఎం జ్ ర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినట్లు కళాశాల చైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి తెలియజేసారు. ఈ మేజ్ జాబ్ మేళ నందు సుమారు 50 కి పైగా కంపనీ లు మరియు 985 కి పైగా విద్యార్థిని విద్యార్థులు హాజరైనట్టు కళాశాల చైర్మన్ తెలియజేసారు. ఈ ఒక్క మెగా జాబ్ మేళ మేజిక్ బస్సు ఫౌండేషన్ ఇండియా వారి సౌజన్యం తో నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ %ణతీ% ఎన్ సుధాకర్ రెడ్డి తెలియజేస్తూ ఈ యొక్క జాబ్ మేళ కి బి. టెక్, ఎం టెక్, డిప్లొమా అన్ని డిగ్రీ కోర్స్ లు మరియు ఇంటర్మీడియట్ ఉతీర్ణులయినట్టువంటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్టు తెలియజేసారు. ఈ యొక్క మెగ జాబ్ మేళ కు ప్రముఖ కంపనీలు అయినటువంటి టెక్ మహీంద్రా, ట్రెన్డ్ ఇన్ఫోర్మషన్స్, జి ఎస్ ఎస్ గ్లోబల్, 24/7 ఏ ఐ , రోబోట్-ఈ డి, సాథర్లాండ్, టీం లీజ్ , ఈ ఓ ఎస్ గ్లోబ్, క్యూస్ కార్ప్ , అపోలో, ఫ్యూషన్ సి ఎక్స్ యంగ్ మైండ్స్, గ్రీన్ బ్లిస్ , కాలిబర్ హెచ్ ఆర్ , ఎయిర్టెల్ మరియు మొదలైన కంపనీలు వచ్చినట్టు ప్రాంగణ ఎంపికల అధికారి సందీప్ రెడ్డి తెలియజేసారు. అలాగే ఈ యొక్క జాబ్ మేళ నుండి 398 మంది ఎంపిక అయినట్టు తెలియజేసారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకి సుమారు 5. 50 లక్షల వరకు వార్షిక వేతనాన్ని అందిస్తున్నట్టు మేజిక్ బస్సు ఫౌండేషన్ ఇండియా ప్రతినిధి వెంకట్ తెలియజేసారు. కళాశాల చైర్మన్ శ్రీ ఎం పి అవినాష్ కుమార్ రెడ్డి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ మా కళాశాల నుండి ఉద్యోగ అవకాశాలు పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యతులో మరింత ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల
ఎంబీఏ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ ఎంబీఏ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ షేక్ మాసుక్ 89.25%తో మొదటి ర్యాంకు ఎస్. నజీఫ 87.5%తో రెండవ ర్యాంకు మరియు కప్పాల్ గౌసియా 87%తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

ఏపీ ఈఏపీసెట్ ఫలితాలలో రాయచోటి విద్యార్థి సత్తా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని పశుసంవర్ధన శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న లోకేష్ కుమారుడు వల్లంకొండు ఓం సాయి తరుణ్ మంగళవారం విడుదలైన ఏపీ ఈఏపిసెట్ ఫలితాలలో 45 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా నీట్ పరీక్షలో 695 మార్కులతో ఆల్ ఇండియాలో 3127 ర్యాంకు సాధించినట్లు లోకేష్ తెలిపారు. తెలంగాణలో ఈఏపిసెటల లో 23వ ర్యాంకు సాధించిన ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు స్నేహితులు శు భాకాంక్షలు తెలియజేశారు.

నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-రాయచోటి: నీట్ పరీక్ష 2024 ఫలితాలు నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రులు నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థు లందరికీ న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అన్నమయ్య జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహ రించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపిం చాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నెంబర్లతో కూడి ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదు అన్నారు. పరీక్షల ఫలితాలపై అనేక గందరగోళాలు అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

సాగరంలో ఎంపీడీవో ఆఫీస్ విద్యుత్ దీపాలతో ముస్తాబు

విశాలాంధ్ర- అనంతసాగరం : స్థానిక మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం మంగళవారం రాత్రి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. బుధవారం అమరావతిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టుతుండడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ కూడా హస్తవ్యస్తం చేస్తూ జగన్మోహన్ రెడ్డి దుష్ట పరిపాలన అంతమందించి, అరాచక పాలనకు చరమగీతం పాడి నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పాటవుతుండడంతోటి ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ విద్యుత్ దీపాలతో అలంకరించారు.

విద్యార్థులకు కంప్యూటర్ బహుకరణ

విశాలాంధ్ర- అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం నెల్లూరు చంద్ర కంప్యూటర్స్ వరల్డ్ సంస్థ వారు బహుమతిగా అందజేశారని స్థానిక మండల ఎంఈఓ-2 కాటం రెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని రేవూరు, అనంతసాగరం, ఉప్పలపాడు ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 550 మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాలలకు కంప్యూటర్ అందజేశారని ఆయన తెలిపారు. ఉప్పలపాడు ఉన్నత పాఠశాలలోని షేక్. సీమా విద్యార్థినికి 561 మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చినందున కంప్యూటర్ బహుమతిగా అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కంప్యూటర్ బహుమతిగా ఇచ్చిన చంద్ర కంప్యూటర్స్ వరల్డ్ సంస్థ వారికి, పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.

బోగోలులో పండుగ శోభను సంతరించుకున్న ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం మంగళ వారం రాత్రి విద్యుత్ దీప కాంతులతో పండుగ శోభను సంతరించు కున్నాయి బుధ వారం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టుతుండడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాల యాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు ఐదు సంవత్సరాల పాటు కొనసాగిన అరాచక పాలనకు చరమగీతం పాడి నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పాటవుతుండడంతో పై కార్యక్రమాన్ని పం డుగ వాతావరణం లో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.

ఘనంగా పొణకా కనకమ్మ దువ్వూరి రామిరెడ్డిల జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పొణకాకనకమ్మ దువ్వూరి రామిరెడ్డిల రుణం తీర్చుకోలేనిది.ఘనంగా జయంతి వేడుకలు.స్వాతంత్ర సమరయోధురాలిగా బాలికావిద్యకు తొలిసారిగా ప్రోత్సహించిన దాతగా ,పినాకిని గాంధీ ఆశ్రమ స్థాపకురాలుగా పొణకా కనకమ్మ, అద్భుతమైన కవిత ,రచనలు అందించిన కవికోకిల దువ్వూరి రామిరెడ్డిల రుణం నెల్లూరు జిల్లా ఏనాటికి తీర్చుకోలేనిదని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి బి సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాల్ లో కనకమ్మ, రామిరెడ్డిల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పద్య కళా పరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ చంద్రలత మాట్లాడుతూ రచయితగా దువ్వూరి రామిరెడ్డి ప్రభావం తనను రేగడి వ్యక్తులు లాంటి అద్భుతమైన రచనలను అందించేందుకు దోహదపడిందని కృషివలుడిగా ఆయన రచనలు ఎన్నటికీ చిరస్మరణీయమని అన్నారు. కుట్టి విద్యాసంస్థల డైరెక్టర్ లతీఫ్ కుట్టి మాట్లాడుతూ పొణకా కనకమ్మ అనే మహాతల్లి నెల్లూరు నేలమీద నడయాడింది అంటే నేటి తరానికి ఒక అద్భుతమైన భావన అని అలాంటి మహానుభావురాలు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనకమ్మకు ,దువ్వూరి రామిరెడ్డిలకు తగిన గౌరవం మరింత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వర్ధమానం సమాజ లైబ్రరీ కార్యదర్శి మజ్జిగ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నేలపై పుట్టి విశేషమైన సేవలు అందించిన వివిధ రంగాల ప్రతిభావంతులకు నేటి తరానికి గుర్తు చేస్తూ సురేంద్రనాథ్ రెడ్డి చేస్తున్న సేవలు మరువలేనివని నెల్లూరు వాసులందరూ తమ సహకారం అందించాలని కోరారు. వీరి జయంతుల సందర్భంగా ప్రముఖ రచయిత్రి డాక్టర్ జయప్రద డాక్టర్ సీతా సారంగపాణి, నల్లమోలు బలరామయ్య నాయుడు, సాహితీ ప్రియులు దేవళ్ళ పార్థసారధిలను కవిగోకిల దువ్వూరు రామిరెడ్డి విజ్ఞాన సమితి ఈ సందర్భంగా ఘనంగా సత్కరించింది. సత్కారం అందుకున్న డాక్టర్ జయప్రద, డాక్టర్ సీత మాట్లాడుతూ మహిళ విద్యకు ప్రోత్సహించి తనకున్న ఆస్తులన్నీ సమాజానికి త్యాగం చేసిన మహాతల్లి కణకమ్మను కన్న నెల్లూరు జిల్లా ఎంతో పుణ్యం చేసుకుందని కొనియాడారు. స్వార్థపూరితమైన సమాజంలో ఇలాంటి సేవా తత్పరులు ఉంటారు అన్నది అద్భుతమైన భావన అని డాక్టర్ సీతా సారంగపాణి పేర్కొన్నారు. సాహితివేత్తలం కాకపోయినా తాము సాహితీ ప్రియులమని కవి కోకిలగా పేరుగాంచిన దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితికి తమ సహకారాలు నిత్యమందిస్తామని బలరామయ్య నాయుడు పార్థసారధి రెడ్డిలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. విజ్ఞాన సమితి కార్యదర్శి సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో సదుద్దేశంతో కనకమ్మ నెలకొల్పిన సేవా పథకాలు మున్ముందు తరాలకు అందుబాటులో ఉండాలని లక్ష్యంతో తాము చేస్తున్న కార్యక్రమాలకు మహానుభావులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. విజ్ఞాన సమితి ముద్రిస్తున్న దువ్వూరి రామిరెడ్డి రచనలకు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ఎన్నికల అనంతరం ఓటమిపాలైన పిలిచి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారని అభినందనలు తెలియజేశారు. కనకమ్మ ,దువ్వూరి రామిరెడ్డి లకు భారతరత్న అవార్డులు కోరుతూ ఇప్పటికే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో ఆశయం కూడా నెరవేరనున్నదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. విజ్ఞాన సమితి అధ్యక్షులు డాక్టర్ వేమారెడ్డి ప్రభాకర్ రెడ్డి కోశాధికారి చలంచర్ల భాస్కర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన జయంతుల సభకు పుర ప్రముఖులు పలువురు విచ్చేసి తమ నివాళులర్పించారు. విజ్ఞాన సమితి ప్రతినిధులు కృష్ణ ,జయప్రతాప్ రెడ్డిల నేతృత్వంలో సమితి విచ్చేసిన అతిథులకు ధన్యవాదాలు తెలిపారు.

తిరుపతి పాదయాత్రలకు వెళ్లే ఇంటూరి అభిమానులకు సంఘీభావం తెలిపిన ఇంటూరి సౌజన్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు గారు రికార్డ్ మెజారిటీతో గెలిచిన సందర్భంగా... ఆయన అభిమానులు మొక్కుబడితో, కందుకూరు నుంచి తిరుమలకు చేపట్టిన పాదయాత్ర ఈరోజు నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపానికి చేరుకుంది. ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య , కుమారులు అవినాష్, సందీప్ తో పాటు చెరుకూరి వంశీకృష్ణ ఝాన్సీరాణి తదితరులు పాదయాత్ర చేస్తున్న వారిని కలిసి సంఘీభావం తెలిపారు. తిరుమల చేరుకునే వరకు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.అబ్బూరి వేణు ఆధ్వర్యంలో అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, మద్దెల సాయి, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, కొంగల సాయి ప్రకాష్, వెంకట్, రమణయ్య, సంపత్, శ్రీను పాదయాత్ర చేస్తున్నారు.

ఏక్ భారత్ శ్రేష్ట భారత్‌కు ఎంపికైన కేఎన్ఆర్ ఎన్సిసి నేవల్ క్యాడెట్లు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొడంగవే ఆదేశాల మేరకు 15 జూన్ 2024 నుంచి 24 జూన్ 2024 వరకు పది రోజుల పాటు గుంటూరులోని కే ఎల్ యూనివర్సిటీ నందు జాతీయ స్థాయిలో నిర్వహించ నున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఎన్ సీసీ శిక్షణా శిబిరానికి నెల్లూరు భక్తవత్సల నగర్ కేఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల నేవల్ ఎన్సిసి నుంచి ప్రతిభావంతులైన షేక్ సాధిక ఫిర్దోస్, కాకాణి భవ్య శ్రీ ఇద్దరు ఎన్ సి సి కేడేట్లను ఎంపికచేశామని ఆ పాఠశాల సెకండ్ ఆఫీసర్ అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం విజయ్ ప్రకాష్ రావు కేడేట్లను అభినందించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణా శిబిరంలో దేశభక్తి, జాతీయ సమైక్యత,దేశ సాంస్కృతిక వైభవం, సంస్కృతి సంప్రదాయాలు, వారసత్వ సంపద, కళలు, క్రీడలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణా శిబిరంలో ఆరు వందల మంది ఎన్ సి సి కేడేట్లు వివిధ రాష్ట్రాలనుంచి హాజరుకానున్న ప్రతిష్టాత్మకమైన ఈ శిక్షణా శిబిరానికి మా పాఠశాల కేడేట్లు ఎంపికవ్వడం మాకెంతో గర్వకారణమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విజయ్ ప్రకాష్ రావు అన్నారు.

తెలుగుదేశం పార్టీ పాదయాత్రికులను కలిసి సంఘీభావం ప్రకటించిన కొంగల నాగరాజు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఘనవిజయం కి సాధించి, నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఇంటూరి నాగేశ్వరావు రెండు దశాబ్దాల తర్వాత తెలుగుదేశం పార్టీ జెండాను కందుకూరు గడ్డమీద ఎగరవేసి కందుకూరులో ఎన్నడూ రాని భారీ మెజారిటీతో గెలిచినందుకు. ఇంటూరి నాగేశ్వరావు అభిమానులు మొక్కు తీర్చుకునేందుకు, కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమలకు పాదయాత్ర నాలుగవ రోజు నెల్లూరు దాటి యాత్రలో ఉన్న నేషనల్ హైవే పై కందుకూరు నియోజకవర్గం నాయకులు సంఘిభావం తెలిపారు. కందుకూరు ఐటిడిపి అధ్యక్షుడు మున్నా, చెర్లోపాలెం టిడిపి నాయకుడు బూసి హరిబాబు. కొంగల నాగరాజు, మద్దులూరి రమణయ్య లు పాదయాత్రలో ఉన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభిమానులను ధుశాలువా, పూల దండలతో ఘనంగా సత్కరించారు. తిరుమల దర్శనం వరకు జాగ్రత్తగా పాదయాత్ర ప్రయాణం చేయాలని అబ్బూరి వేణు బృదంకు సూచించారు. ఈ పాదయాత్ర అబ్బూరి వేణు ఆధ్వర్యంలో అబ్బూరి చందు, మధిర బ్రహ్మారూప్, పత్తిపాటి పవన్, మద్దెల సాయి, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, కొంగల సాయి ప్రకాష్, వేంకటట్, రమణయ్య, సంపత్, శ్రీను, ఇంకా పలువురు పాల్గొంటున్నారు.

మహనీయుల విగ్రహాలను తొలగించటం చాలా బాధాకరం

సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల విస్మయం

విశాలాంధ్ర నెల్లూరు బ్యూరో : నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాడే పార్లమెంటులో మహాత్మా గాంధీ అంబేద్కర్, చత్రపతి శివాజీ ఇలాంటి మహనీయుల విగ్రహాలను తొలగించటం చాలా బాధాకరం అని ఈ విషయంపై తక్షణం మోదీ తన చర్యలను ఉపసంహరించుకుంటూ గాంధీ అంబేద్కర్ విగ్రహాలను పున ప్రతిష్టించాలని వక్తలు కోరారు. నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ పార్లమెంటు ఆవరణంలో మహాత్మా గాంధీ అంబేద్కర్ చత్రపతి శివాజీ విగ్రహాలను తొలగించటం ఏకపక్ష నిర్ణయమని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ అవి కేవలం విగ్రహాలు మాత్రమే కాదని దేశ స్వతంత్రం కోసం పోరాడినటువంటి మహనీయులు దేశంలో లౌకిక తత్వాన్ని పెంపొందించినటువంటి వారి చిహ్నాలు అని అన్నారు పార్లమెంటు భవనంలో దేశ చరిత్రను చాట్ ఎటువంటి చరిత్రత్మక గుర్తులుగా ఉన్నటువంటి ఈ మహనీయుల విగ్రహాలు దేశ చరిత్ర సంఘటనలకు గుర్తులుగా ఉన్నాయని అటువంటి విగ్రహాలను ఈరోజు నరేంద్ర మోడీ తొలగించటం సమంజసం కాదని ఈ విషయంపై ఎన్ డి ఏ లో భాగస్వామిగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కూడా స్పందించాలని వీటిపై రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న చంద్రబాబునాయుడు తక్షణం ఈ విషయాలపై మోడీ చర్యలను ఖండించాలని ధామ అంకయ్య డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ పార్లమెంటు సుందరీకరణ పేరుతో దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన మహనీయుల విగ్రహాలను తొలగించటం సరైన కాదని దీనిని లౌకిక వాదినంత ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఉందని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన రోజులే ఈ విధంగా చర్యలు చేపడుతుందంటే భవిష్యత్తులో దేశంలోని రాజ్యాంగాన్ని మార్చివేసి తమ కనుగుణంగా మతపరమైన రాజ్యాంగాన్ని తీసుకొస్తుందని కనుక దేశ ప్రజలు ఈ విషయాలపై అప్రమత్తంగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి వివేకం రామరాజు, ఐఎఫ్టియు నాయకులు కే రాంబాబు ,సర్వేపల్లి నియోజకవర్గ సిపిఐ నాయకులు నందయ్య ఏఐటీయూసీ జిల్లా గౌరవఅధ్యక్షులుకేఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్ రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ షరీఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మైనార్టీ సంఘం రాష్ట్ర నాయకులు జవుల్హాక్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తక్షణం విగ్రహాలను తొలగించటం ఆ పని పక్షంలో వామపక్ష ప్రజాతంత్ర వాదుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వికాస్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్య క్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేం దుకు జిల్లాలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. మంగళవారం ఉదయం నెల్లూరు కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న ఉదయం 11.27 గంటలకు గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ సభా ప్రాంగణంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సంద ˇర్భంగా, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలందరూ కూడా ప్రత్యక్షంగా వీక్షించేందుకు జిల్లావ్యాప్తంగా 12 ప్రదేశాల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. సీఎం ప్రమాణస్వీకారాన్ని వీక్షించేందుకుఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసిన ప్రదేశాలు ! .నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో గల తిక్కన ప్రాంగణం, కోటమిట్ట షాదీమంజిల్, స్టోన్‌హౌస్ పేటలోని బివిఎస్ హైస్కూలు, గాంధీబొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్కు, నెల్లూరురూరల్ మండల పరిధిలోని కస్తూర్బకళాక్షేత్రం,మాగుంట లేఅవుట్ లోని అనిల్‌గార్డెన్స్‌లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే కందుకూరులో వెంగమాంబ కల్యాణ మండపం, కావలిలో బృందావనం కల్యాణ మండపం, ఆత్మకూరులోరవితేజ కల్యాణ మండపం, బుచ్చిరెడ్డిపాలెంలో ఎంఎం ఫంక్షన్‌హాలు,వెంకటాచలం సమీపంలోని శ్రీడ్స్ కల్యాణమండపం, ఉదయగిరిలోనిటీటీడీకల్యాణమండపాల్లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. గన్నవరానికి 32 బస్సులు: ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలను గన్నవరం తీసుకెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా 32 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గానికి రెండు ఆర్టీసీ బస్సులు నిర్దేశించిన ప్రాంతాల నుంచి గన్నవరం చేరుకుంటాయి. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గం నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్, కోవూరుకు జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, కావలి, కందుకూరుకు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలకు బాపిరెడ్డి, సర్వేపల్లి కి డిఆర్ఓ లవన్న బస్సులకు సంబంధించిన ఇన్చార్జులుగావ్యవహరిం చి నన్నారు. మంగళవారం రాత్రి 10 గంటలకు బయలుదేరి బుధవారం ఉదయం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుంటాయి. అక్కడ ఫ్రెష్ అప్, అల్పాహారం అనంతరం గన్నవరం సమీపంలోని ప్రమాణ స్వీకార సభా ప్రాంగణానికి చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.స్థానిక ఎమ్మెల్యేలు,ఇన్చార్జుల సమన్వయంతోపాసులు పొందిన వారినిసురక్షితంగా గన్నవరంతీసుకెళ్లేందుకుఅధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే బస్సుల్లో వెళ్లిన వారిని తిరిగిఆయాప్రాంతాలకు చేర్చేలాఏర్పాట్లుచేసినట్లు చెప్పారు.

విద్యుత్ దీపాలతో ప్రభుత్వ కార్యాలయాలు:

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఈనెల 12వ తేదీ రాత్రి వరకు కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ దీపాల అలంకరణ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నెల్లూరు కలెక్టరేట్ తో పాటు అన్నిప్రభుత్వ ప్రధాన కార్యాలయాలువిద్యుత్కాంతులతోశోభాయమానంగా మారాయి. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేదుమాధవన్, డిఆర్ఓ లవన్న, నుడా విసి బాపిరెడ్డి, డిఆర్డిఏ, డ్వామాప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, వెంకట్రావు, ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య, జడ్పీసీఈవో కన్నమనాయుడు పాల్గొన్నారు.

టిడిపి సంబరాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని పిలుపునిచ్చారు స్థానిక బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎల్ఈడి తీరని ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రమాణోత్సవాన్ని ప్రజలు తిలకించేందుకు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

సర్వేపల్లి ప్రజలకు అండగా సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి ప్రజలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిరంతరం అండగా ఉంటాడని టిడిపిసర్వేపల్లి సంఘం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు తెలిపారు. మంగళవారం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని విజయవాడలోని తన కార్యాలయంలో అక్కయ్య గారు ఏడుకొండలు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. అనంతరం ఆయన ఫోన్లో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ఓడిన గెలిచిన ఏనాడు పార్టీని గానీ, సర్వేపల్లి ప్రజలను కానీ వదిలిపెట్టి వేళ్ళని నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అని ఆయన తెలిపారు. అలాగే మత్స్యకారుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మంత్రిగా పనిచేసిన సోమిరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఈనెల 12 నా జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయనకు మంత్రి పదవి దక్కాలని దేవుళ్లను ప్రార్థిస్తున్నానని ఆయన తెలిపారు.

అంగన్వాడి గుడ్లు నేల పాలు నిర్లక్ష్యంగా అంగన్వాడీ కార్యకర్తలు

విశాలంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీ మర్రిచెట్టు సంఘంలోనే ఐసిడిఎస్ కేంద్రం నుంచి పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలు కు ఇవ్వవలసిన పౌష్టికాహారం లో కోడిగుడ్లు నేల పాలు చేశారు. సకాలంలో పంపిణీ చేయకపోవడం తో నిలువ ఉండి సరుకు చెడి పోతుంది.కనీసం తలుపులు కూడా తీయక పోవడం కనీసం పాఠశాల వైపు సిబ్బంది తొంగికుడా చూడక పోవడం తో నిలువ ఉన్న కోడిగుడ్లు కుళ్ళి పోయాయి. మరల కొత్త సరుకు రావటంతో ఈ వెనక ఉంచిన పౌష్టికాహారాన్ని పంపిణీ చేసి పిల్లల ఆరోగ్యాన్ని మరియు గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని సకల రోగాలకు పాల్పడే విధంగా ఐసీడీసీ కేంద్రం పనిచేస్తుంది. బాలింతలకు మరియు గర్భవతులకు ఇచ్చిన గుడ్లు మూడు కేసులు కోడిగుడ్లు పాడై ఉన్నాయి .వాటిని పిల్లలు తిరిగే ప్రాంతంలో పడవేయడం బయటకి వచ్చి మండలంలో చర్చ నియంశం గా మారింది ఇకనైనా అధికారులు పరిశీలించి అన్ని అంగన్వాడీ కేంద్రాలు తెరుసుకొని సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక మోటర్లు మూగనోము.!

ఇలా అయితే వ్యవసాయం ఎలా అంటూ రైతన్నల ఆవేదన

విశాలాంధ్ర-జలదంకి : మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక వ్యవసాయ మోటర్లు లో నుంచి నీరు రాక కళ్ళ ఎదుటే సాగు చేసిన పైర్లు ఎండుతుంటే రైతన్నలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు రైతన్నలకు అది చేస్తున్నాం ఇది చేస్తున్నాం అని చెబుతున్నారే తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎల్ ఆర్ అగ్రహారం ఫీడర్ పరిధిలో మూడు రోజుల నుంచి వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఎల్ ఆర్ అగ్రహారం, అప్పారావు తోట, నెహ్రూ నగర్ గిరిజన కాలనీ, టంకం వారి పాలెం, జమ్ములపాలెం, కర్నోలు వారి పాలెం తదితర గ్రామాల పరిధిలోని పొలాలన్నీ ఈ ఫీడర్ కిందకే వస్తాయి. మూడు రోజుల నుంచి రైతన్నలు విద్యుత్ సరఫరా లేదంటూ విద్యుత్ శాఖ అధికారులకు చెబుతున్నా ఫలితం శూన్యం. ఒక్కో వ్యవసాయ మోటార్ కింద కూరగాయల తోటలు, వరి నారుమడలు సాగు చేసి ఉన్నారు. కొంతమేర వరి నారుమడులు నాటుకోవడానికి సిద్ధమైనా, విద్యుత్ అంతరాయంతో ప్రధాన పొలంలో నీళ్లు లేక నాట్లు ఆగిపోయాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే నష్టపోవాల్సి వస్తుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

సిబ్బంది కొరత కారణమా?

జలదంకి మండల విద్యుత్ శాఖ అధికారుల సిబ్బంది కొరతతోనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని మండల ప్రజలు అంటున్నారు. లైన్ మాన్ లు కొరత ఉన్నా కూడా వారిని నియమించక పోవడం వలనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు. 14 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా 6 మందితోనే విధులు నిర్వహించడం సిబ్బందికి కూడా భారంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని నియమిస్తే తప్ప సమస్య శాశ్వత పరిష్కారం కాదని ప్రజలు పేర్కొంటున్నారు.

వినాయక గుడి ఆధ్వర్యంలో డాక్టర్ కేశవ కు, డాక్టర్ శ్రీనుకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పెద్ద బజారులోని స్కందపురి శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు వెంకట సత్యనారాయణ మరియు కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మరియు కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు దంపతులకు ప్రత్యేక పూజలు జరిపించి,వేద ఆశీర్వచనం అందజేసి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా వారిరువురను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తోటి ఆర్య వైశ్యులు,వారు గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తిస్తూ ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం సమాజంలో మేము చేసే సేవా కార్యక్రమాల బాధ్యతను పెంచిందని అన్నారు. సమాజానికి మరిన్ని సేవలు అందించే దిశగాఅందరి సహాయ సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్కందపురి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రెసిడెంట్ బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, శ్రీ కోదండ రామాలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు గ్రంధి శ్రీనివాసులు, అలవాల మాధవ, పేటేటి కృష్ణ, నీలిశెట్టి రాజా,శీతాళం విప్రనారాయణ,స్వామి,సుధాకర్, చీదెళ్ల రాజా, కొత్తూరు సుధాకర్ రావు, చలంచర్ల సుబ్బారావు, మహేంద్ర తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ 72వ జన్మదిన సందర్భంగా నెల్లూరు సిఆర్పి డొంక లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో కేకును కట్ చేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారుఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సమాధిశ్రీనివాస్యాదవ్నిర్వహించిన ఈజన్మదిన వేడుకలలో ముఖ్య అతిథులుగా బిజెపి బీసీ రాష్ట్ర నేత మిడతల రమేష్ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ. బీసీ సంక్షేమ సంఘం జిల్లా నేతలు నీల్ల మల్లికార్జున యాదవ్. ఆవల శివరామకృష్ణ. కందల రవి కుమార్ యాదవ్బీజేపీఓబీసినేతపెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బీసీ సమాజానికి ఎనలేని కృషి చేస్తున్న వ్యక్తి దత్తాత్రేయ అని. దెబ్బతిన్న కార్యకర్తల జీవితాలు. పార్టీలో ఆయనను నమ్ముకున్న అనుచరులను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం మనసున్న మంచి మనిషి అని కొనియాడారు.

సాయుధ బలగాలతో కలిసి పోలీసు కవాతు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోని పలు గ్రామాలలో కేంద్ర సాయుధబలగాలుస్థానిక పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి పోలీసు కవాతు నిర్వహణ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జరిగింది. శాంతిభద్రతలు పరిరక్షణే ధ్యేయంగా సమస్యాత్మక ప్రాంతాలలో ప్రధాన రహదారులు, కూడళ్లలో కొనసాగుతున్న నెల్లూరు పోలీసుల ఫ్లాగ్ మార్చ్. డి.ఎస్.పి పర్యవేక్షణలో, సీఐ సమక్షంలో సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు ఎన్నికల కౌంటింగ్ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్తలు. తీసుకోడు జరిగింది ప్రజలు చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అల్లర్లు, వివాదాలకు దూరంగా ఉండండి. అల్లరు, ఘర్షణ, వివాదాలకు దూరంగా ఉండాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ జీవించాలి.అనిఅవగాహన కల్పిస్తున్నారు.

యువత అన్ని రంగాల్లో ముందునడవాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : యువత అన్ని రంగాల్లో ముందున్నారని పెద్దల్ని గౌరవించడం లో కూడా యువత .మంచి సాంప్రదాయాన్ని పాటించే వారు కూడా ఉన్నారని వారిపై ఎలాంటి అపోహలు ఉండరాదని గానగంధర్వ పాటూరి శ్రీనివాసు లు అన్నారు. మంగళవారం నర్తకి సెంటర్లో కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలు కలుషితమైనట్లు యువత కొంత పెడదారిలో వెళుతున్నదని వాస్తవమైన అందులో కూడా కొంతమంది యువతి యువకులు అన్ని రంగాల్లో ముందుకు వెళుతూ పెద్దల ముందు మర్యాదగా వ్యవహరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఔత్సాహిక కళాకారుడు అబ్దుల్ని ఘనంగా సత్కరించారు .అబ్దుల్ గాయకుడిగా నటుడిగా రచయితగా యాంకర్ గా వివిధ రంగాల్లో సేవలందిస్తున్నారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేత సుబ్బారావు టీవీ నటుడు దర్శకుడు సింగంశెట్టి మురళీమోహన్రావు నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ సంకీర్తన కళా సమితి వ్యవస్థాపకుడు ప్రసాద్ బాబు గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అరవరాయప్ప ,మస్తానుప్రశంసించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేసిన లెప్రసీ అధికారి

విశాలాంధ్ర-చీరాల : బోగోలు మండలం కోవూరు పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా క్షయ కుష్ఠు నియంత్రణ అధికారి డాక్టర్ ఖాజావలి తనిఖీ చేశాడు మండలంలో జరుగుతున్న అడల్ట్ బి సి జి టీకాల పంపిణీ రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశాడు అనంతరం ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నాడు పై కార్యక్రమంలో వైద్యాధికారులు జిహరిక ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ వైద్య పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోవూరుపల్లిలో ఘనంగా గ్రామదేవత పోలేరమ్మకు పొంగళ్ళు

విశాలాంధ్ర-చీరాల : బోగోలు మండలం కోవూరు పల్లి లో వేంచేసియున్న గ్రామ దేవత పోలేరమ్మకు మంగళవారం పొంగళ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఏటా నిర్వహించే గ్రామ దేవతల జాతర్లలో భాగంగా ఆదివారం కనకదుర్గమ్మకు మంగళవారం పోలేరమ్మకు జాతర జరిపించి మొక్కులు తీర్చుకున్నారు గ్రామం మీదకు ఎలాంటి తెగుళ్లు రాకుండా సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలు వర్ధిల్లాలని స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు అనంతరం విద్యుత్ దీప అలంకరణతో శోభాయ మానంగా అలంకరించిన అమ్మవారి దేవస్థానం ఆవరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రైవేటు పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి 1 శ్రీ షేక్ మస్తాన్ వలి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు శివరామి రెడ్డి కలిసి మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల లోని మౌలిక వసతులను, బోధనా సిబ్బంది అర్హతలను, పాఠశాలల వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు, పాఠశాల యొక్క అన్ని రికార్డులను తనిఖీ చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిలబస్ పాఠ్యపుస్తకాలను బోధించాలని ప్రతి పాఠశాల ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అమలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ అలీమ్ పాల్గొన్నారు

ఆశ వర్కర్లతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలోని ఆశ వర్కులతో గండిపాలెం పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పన కోరారు. మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ, జిల్లా ఉన్నతాధికారులు అమలు చేసిన ఆదేశాలను నిక్కచ్చిగా పాటించాలని ఆమె కోరారు.వివిధ రోగాల పారిన పడిన వయోవృద్ధులు, వితంతువులు,చిన్నారులకువ్యాధి నిరోధిక టీకాలు అందించాలని కోరారు. గ్రామాలలో ప్రతిరోజు గర్భవతులు బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించాల న్నారు. కాన్పులు కచ్చితంగా ప్రభుత్వ వైద్యశాలలోనే జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దండుపాలెం వైద్య సిబ్బంది కె వెంకటసుబ్బయ్య,చెన్నయ్య, అంకమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు,

క్రీడాకారులకు సమర్థుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-బిట్రగుంట : బిట్రగుంట రైల్వే క్రీడా మైదానంలో ఫుట్బాల్ క్రీడలో శిక్షణపూర్తి చేసుకున్న జూనియర్ క్రీడాకారులకు మంగళవారం బి ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి మాజీ ఏ ఎం సి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం సమ దుస్తులు పంపిణీ చేశాడు ప్రతి ఏటా క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్న సీనియర్ ఫుట్బాల్ క్రీడాకారుడు నవీద్ ను ఆయన అభినందించాడు పై కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్పర్జన్ రాజు వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రజలు మార్పు కోరుకున్నారు :బిజెపి నేత

విశాలాంధ్ర -మనుబోలు : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకున్నారని మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్న పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అందిన ప్రజలు మాత్రం రాష్ట్రంలో మార్పును కోరుకున్నారని ఆయన అన్నారు టిడిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం శుభ పరిణామమన్నారు నారా చంద్రబాబు నాయుడు నేడు ప్రమాణ స్వీకారానికి శుభాకాంక్షలు తెలిపారు తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తల తో మనుబోలు మండలంలో మెజార్టీ సాధ్యమైందని తెలిపారు ముఖ్యంగా యువత కూటమికి అండగా నిలిచిందని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉండి టిడిపి జనసేన బిజెపి నాయకులు ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా బీసీల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి వైపు నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

మరింత పెరిగిన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఆనం రామనారాయణరెడ్డి, ఆయన కుమార్తె చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయన్ను కలిసి సత్కరించారు.

శాసనసభాపక్ష సమావేశంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేతపవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన విజయవాడ ఏకన్వెన్షన్‌లో జరిగినశాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్నారు.కోవూరు నుంచి ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్ట బోతున్నారు.

ఎన్డీఏశాసనసభాసమావేశంలో ఎమ్మెల్యే నారాయణ

అమరావతిలోని ఏ కన్వెన్షన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నా యుడు అధ్యక్షతన ఎన్డీఏ శాసన సభా సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని టీడీపీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అందరూ నారా చంద్రబాబు నాయు డుని శాసనసభ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారా యణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను నారాయణ కలిశారు.

చాముండేశ్వరి బ్రహ్మోత్సవాల గోడ పత్రికల ఆవిష్కరించిన వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరు నియోజకవర్గంలోని ఇందుకూరుపేట మండలం గంగపట్నం పంచాయతీలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీచాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాల గోడపత్రికను నెల్లూరుఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా మంగళవారం విజయవాడలోని వేమిరెడ్డి దంపతుల ఇంటికి చేరుకున్న ఇందుకూరుపేట మండలం యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, టీడీపి నాయకుడు రావెళ్ళ వీరేంద్ర నాయుడితో పాటు ఇతర నాయకులు బ్రహ్మోత్సవాల గోడపత్రిక, కరపత్రాన్ని వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.గ్రామ దేవత శ్రీచాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈనెల13 నుంచి24 వరకు జరగనున్నాయి 21వతేదీన కల్యాణోత్సవం, 22నవసంతోత్సవం, 23రథోత్సవం, 24న తెప్పోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.ఈ ఆవిష్కరణకార్యక్రమంలో నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, పిఎల్ రావు, చెంచుకిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం ప్రమాణ స్వీకార వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :రాష్ట్ర ముఖ్యమంత్రిగా నవ్యాంధ్ర నిర్మాత, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12వ తేదీ బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా. కందుకూరులోని వెంగమాంబ కళ్యాణ మండపం. గుడూరులోని గొల్ల కాంతయ్య కళ్యాణమండపంలో %ాజుణ% స్క్రీన్ లు ఏర్పాటు చేయడం జరిగింది. కావున తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వీక్షించవలసినదిగా కోరుతున్నాము



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి..

సామాజికవేత్త మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర- జలదంకి : సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని దీని కొరకు పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాల కొండారెడ్డి పేర్కొన్నారు. జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉందని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలన్నారు. సమాజంలో బాల బాలికలను హొటల్లో గాని, ఫ్యాక్టరీలో గాని, షాపుల్లో గాని పనిచేయించుకోవడం చక్కరీత్యా నేరమన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. దీని కొరకు మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు.